AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-3 | March 2023 | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/advanced/latest/march23_14.php

# "కరి నారాయణాచార్య భాగవతార్" యతిరాజభజనకీర్తనలు: సంగీత సాహిత్యాంశాల విశ్లేషణ

**కరి యామినీకృష్ణ**
పరిశోధకురాలు, సంగీత & లలిత కళల విభాగం,
శ్రీ పద్మావతి మహిళావిశ్వవిద్యాలయం, తిరుపతి
సంగీత బోధకురాలు, ఆర్జీయూకేటీ శ్రీకాకుళం, ఆంధ్ర ప్రదేశ్.
సెల్: +91 9182860821, Email: kariyaaminikrishna@gmail.com

**ఆచార్య ఆర్.ఎస్.ఎస్. శైలేశ్వరి**
ఆచార్యులు మరియు శాఖాధ్యక్షులు,
సంగీతం మరియు లలితకళల విభాగం,
శ్రీపద్మావతి మహిళావిశ్వవిద్యాలయం, తిరుపతి
తిరుపతి జిల్లా, ఆంధ్రప్రదేశ్.
సెల్: +91 9347326062. Email: dr.saileswari@gmail.com

Keywords: వాగ్గేయకారులు, యతిరాజభజనకీర్తనలు, హరికథ, సంగీతాంశాలు, సాహిత్యాంశాలు, స్వరకల్పన.

## 1. ఉపోద్ఘాతము:

దక్షిణభారతీయసంగీతంలోని ముఖ్యమైన సంగీతరచనలలో రామనుజకీర్తనలు చాలా అరుదైనవి. సంగీతమూర్తిత్రయం అయిన త్యాగరాజు, శ్యామశాస్త్రి, ముత్తుస్వామిదీక్షితార్ రాసిన కీర్తనలు, రామభక్తి, కామాక్షి స్తుతి, ఇంకా వివిధ దేవత కీర్తనల సంగ్రహములు.

## 2. కరినారాయణాచార్య భాగవతార్ (1903-1983)- పరిచయం:

19వ శతాబ్దంలోని వాగ్గేయకారులలో రామనుజకీర్తనలు రచించిన ఒకే ఒక్క వాగ్గేయకారులు శ్రీ కరి నారాయణాచార్య భాగవతార్. వీరు శ్రీ రామతీర్థక్షేత్రంలో 1903లో జన్మించారు.

**"శ్రీమాన్ లక్ష్మీ విభుర్దేవః | కరి వంశసముద్భవం |**

**నారాయణరాయం రక్షేత | రామ తీర్థ నివాసినమ్ ||"**

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-3 | March 2023 | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/advanced/latest/march23_14.php



నారాయణాచార్య రామతీర్థక్షేత్రం, విజయనగరం జిల్లా నివాసి. శ్రీరామతీర్థం ఆంధ్రప్రదేశ్‌లో ప్రసిద్ధి చెందిన క్షేత్రం. చాలా మంది గొప్ప సంస్కృతకవులు, పండితులు, గొప్ప కర్ణాటక సంగీతకారులు ఈ ప్రదేశం నుండి వచ్చారు. రామతీర్థ క్షేత్రంలో దశాబ్దాలుగా కరి వంశస్థులు తమ నైపుణ్యాలకు ప్రసిద్ధి చెందారు. కరి కుటుంబానికి చెందిన పండితులందరూ రామతీర్థ క్షేత్రంలోని శ్రీరామచంద్ర భగవానుడి నుండి గొప్ప దైవానుగ్రహాన్ని పొందారు. పండితులు అందరూ రామతీర్థక్షేత్రంలో శ్రీరామచంద్రమూర్తికి సేవ చేసే గొప్ప అవకాశం, రామానుగ్రహం పొందారు.

శ్రీ భాగవతార్ "కరి" వంశానికి ఒక కిరీటం. వీరు విజయనగరం జిల్లాలోని రామతీర్థక్షేత్రంలో “గాన పండిత్“గా తన నైపుణ్యాన్ని నిరూపించుకోవడమే కాకుండా పదవీవిరమణ తరవాత కూడా సింహాచల దేవస్థానంచే “ఆస్థానవిద్వాన్”గా నియమింపబడి తన గాత్రంతో రచనలతో ఎంతో సంగీతసేవ చేసారు. వీరు ఆంధ్ర ప్రదేశ్ మరియు భారతదేశంలోని అన్ని ఇతర ప్రదేశాలలో అనేక సంగీత కచేరీలు, హరికథా కాలక్షేపం కూడా చేయటంలో సుప్రసిద్ధులు. 1963లో విజయనగరం వాణి ప్రెస్ ద్వారా ఆయన కుమారుడు శ్రీ కన్నసామి ప్రచురించిన “**శ్రీమాన్ కరి నారాయణాచార్య భాగవతార్ షష్ట్యబ్దిపూర్తి సంచిక**” అనే పత్రికలో శ్రీ ధనకుధరం వరదాచార్యులు రాసిన వ్యాసంలో ఆయనను “ఆంధ్రరత్న” అని సంబోధించారు. కరి వారు 1903 జనవరి 23వ తేదీన ఏకాదశి తిథినాడు ఆంధ్రప్రదేశ్‌లోని విజయనగరం జిల్లాలోని బొబ్బిలి సమీపంలోని రాజయ్యపేటలో అనురాధ నక్షత్రంలో జన్మించారు. వీరి తల్లిదండ్రులు శ్రీ కందాళ వెంకటేశ్వర్లు, శ్రీమతి కందాళలక్ష్మీ నరసమ్మ. వీరి పూర్వీకులు బొబ్బిలి రాజు వంశానికి ఆధ్యాత్మిక గురువులు.

వీరు సంస్కృత, తెలుగు సాహిత్యం- సంగీతములలో విశేషమైన వైదుష్యము కలవారు. నారాయణాచార్య భాగవతార్ విద్యాభ్యాసం విజయనగరంలోని సంస్కృత కళాశాలలో జరిగినది. వీరు ఆ కళాశాల నుండి “ఉభయ భాషా ప్రవీణులు”. వీరికి చిన్నతనములోనే అధ్యాత్మికగ్రంథములు కూడా అభ్యసించే అవకాశం కలగడంతో వీరు


AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-3 | March 2023 | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/advanced/latest/march23_14.php

“ఉభయ వేదాంత ప్రవీణులు”గా కూడా ప్రావీణ్యత పొందారు. అప్పటికి భాగవతార్ వయస్సు కేవలం ఇరవై సంవత్సరములు మాత్రమే. నారాయణాచార్య అనేక సాహిత్య రచనలు, సంగీతంలో కీర్తనలు చేస్తూనే హరికథా కాలక్షేపాలు కూడా చెప్పేవారు. వీరు 1952లో “శ్రీయతిరాజ సేవామహిళామండలి” వారి ద్వితీయ వార్షిక పండిత సభలలో చెప్పిన “గోదా కళ్యాణం” హరికథా కాలక్షేపం ఎంతగానో ప్రజాదరణ పొంది, తరువాత ఎన్నో పండిత సభలలో వీరి హరికథలను ఏర్పాటు చెయ్యటానికి దోహదపడింది. నారాయణాచార్య పద్యరచనలలో “అమృతాంజనశతకం” కాశీనాథుని నాగేశ్వరరావు మన్ననలను పొందినది. వీరి ఇతర రచనలు ఐన శ్రీరామానుజగురువరణం, సుధన్వుడు, స్వాహాశశాంకము మున్నగు నాటికలు, అనేక చాటువులు, గేయ ప్రబంధములు, హరికథలు ఆంధ్రదేశములో విశేషమైన ఖ్యాతి గడించినవి. అన్ని రచనలకు మించిన ఖ్యాతి గడించినవి వీరు స్వయంగా రాసి స్వరపరచిన “యతిరాజ భజనకీర్తనలు”.

1949వ సంవత్సరంలో శ్రీ విశిష్టాద్వైత ప్రచారకసంఘం, ద్వారపూడి, తూర్పు గోదావరి జిల్లావారు నిర్వహించిన శ్రీమత్ రామానుజ కీర్తనల రచన మరియు కూర్పు పోటీలలో శ్రీ కరి నారాయణాచార్య భాగవతార్ రాసి స్వరపరచిన “శ్రీయతిరాజ భజనకీర్తనలు” ప్రథమబహుమతిని అందుకోవడం విశేషం. పోటీలలో గెలుపొందిన 25 కీర్తనలను శ్రీ విశిష్టాద్వైత ప్రచారక సంఘంవారు 1953 వ సంవత్సరంలో ప్రచురించారు.


ఉదారులగు భక్తులు విరివిగ విరాళములు సమర్పించ ప్రార్థన.

కార్యదర్శులు

కవులకు
హెచ్చరిక

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-3 | March 2023 | ISSN: 2583-4797


Article Link: https://www.auchithyam.com/advanced/latest/march23_14.php

### 2.1 నారాయణాచార్య బిరుదులు:

శ్రీ విశిష్టాద్వైతప్రచారకసంఘం వారిఆధ్వర్యములో ఆర్తమూరులో నిర్వహించిన యతిరాజాశ్రమోత్సవంలో నారాయణాచార్యభాగవతార్ వారిని “కవితావతంస”, “గానకళానిపుణ” అనే బిరుదులతో పండితులు సత్కరించారు. శ్రీవైష్ణవపత్రిక రజతోత్సవ సందర్భంలో వీరికి “హరికథాచతురానన” బిరుదును పండిత పరిషత్ ప్రధానం చేసారు.

### 3.యతిరాజ భజన కీర్తనలలోని సంగీత-సాహిత్యాంశాలు :

### 3.1శ్రీ రామానుజ మునీంద్ర కీర్తన – శ్రీరంజని రాగం-రూపక తాళం–రామానుజ జన్మ విశేషాలు తెలిపే కీర్తన:


యతిరాజ భజన కీర్తనలు.

కవితావతంస, గానకళానిపుణ, హరికథాచతురానన
కరి నారాయణాచార్య భాగవతార్.

శ్రీరంజని — రూపకము

1. శ్రీరామానుజమునీంద్ర ! శ్రితజనవాత్సల్యసాంద్ర !
చారువక్త్రవిజితచంద్ర ! సకలవిబుధనుతసుధీంద్ర !
2. శ్రీ[illegible]గొనియా, శేషుని యంశమున భువిని ।
కేశవార్య సూరివరుని, గేహమున జనించితివో ॥ ॥శ్రీ॥
3. శ్రీభూతపురమున నీవు చెలంగి యవతరించినపుడు ।
శోభితగృహముల జనకులు శోభనాత్ములై వెలసిరి ॥ ॥శ్రీ॥
4. అమితమార్గ మంది కేశవార్యుడు పుత్రోత్సవమును ।
సముచిత గతి భాగవతోత్తములకు నర్పించెనపుడు ॥ ॥శ్రీ॥
5. లోకహితముగోరి నీవు, లోకమున జనించితావు ।
శ్రీకరినారాయణార్య, సేవిత చరణాంబుజాత ! ॥శ్రీ॥

(ప్రచురితం : 1951, ఆశ్వయుజ మాసం , భక్తి నివేదన వేదాంత మాస పత్రిక)

**పల్లవి :**

, స ససనిని ద మ || మ స ని ద ద మ || , మదానిదా మ గ || రీ గ రి గ స ||
. శ్రీ రా . . . . మా . || ను జ ము నీంద్ర || , శ్రితజన వా . || త్సల్యసాం.ద్ర||
; , స గ రి ని ద ని || ని స మ మా మ || , మగామ ద ని స || సనిరిస ని ద మ గమ||దని +
. . చా . రు వ . క్త్ర || వి జి త చంద్ర || , సకల వి బు ధ || ని . త . సు ధీం . ద్ర . || . . + || ||శ్రీ||

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-3 | March 2023 | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/advanced/latest/march23_14.php

**చరణం :**

, గా,మ ద ద ని || సా సని దనిరీ సా || , సా,స స సనిరిస || ని ద మదనీ దా ||
. లో,క హితము|| కో రి . నీ . . వు || . లో.క ము న.జ. || నించి నా . . వు ||
, దనిదస రి గా || రీ గ సా స || , దరిసనిదా మ ద || దనిద మా గమ || దని +
. శ్రీ . . క రి నా || రాయ ణార్య || . సే . .విత చ ర || ణాం. బు జా . . || . . || ||శ్రీ||

### 3.1.1 సంగీత అంశాలు :

శ్రీ కరి నారాయణాచార్య భాగవతార్ ఈ కీర్తనను 22వ మేళకర్త ఖరహరప్రియ జన్య రాగం ఐన శ్రీరంజని రాగంలో కూర్చారు. ఈ రాగం కరుణరసప్రధానమైనది కనుక సాహిత్యానికి తగిన విధంగా ఎంచుకున్నారని తెలియుచున్నది. ఈ కీర్తన పల్లవి సాహిత్యంలో వాత్సల్యసాంద్ర అనే పదం రామానుజుల వారు, వారి భక్తుల పట్ల సముద్రం అంతటి వాత్సల్యం కలవారు అని సంబోధించుటలో కరుణరసప్రధానమైన రాగాన్ని కుర్చుటలో సంబంధం తెలియుచున్నది. ఈ సందర్భములో వాగ్గేయకారులకు సాహిత్యం, సంగీతంలో వున్న నైపుణ్యము తెలియుచున్నది. శ్రీరంజని రాగ లో గాంధారం కంపిత స్వరం అని తెలియచెప్పే సంగతి పల్లవి మొదటి పాదంలో శ్రితజన వాత్సల్య పదములో "వా" అక్షరం పాడుటలో ఆచార్యుల వారు తెలియ చెప్పారు. అక్కడ "శ్రితజనవా" అను పదానికి "మనిదమగా" అని స్వర రచన చేసి శ్రీరంజని రాగంలో "గ" కంపిత స్వరం అని తెలియచేసారు. అంతే కాకుండా ప్రతి చరణం మొదటి పదం యొక్క స్వర రచన "గామదాని" అని మొదలు అవుతుంది. అనగా మొదటి చరణం "శ్రీశునాగ్య", 2వ చరణంలోని "శ్రీభూతపురమున" మొదలైన పదములన్నింటికి గాంధార గమకముతోనే మొదలవుతున్నాయి. చరణములన్నింటికి ప్రారంభస్వరము గాంధారగమకమే. ఇక శ్రీరంజని రాగములో అన్ని స్వరములు గ్రహస్వరములే కనుక కీర్తన గ్రహస్వరముగా వాదిస్వరం అయిన తారస్థాయి షడ్జంనే ఎన్నుకున్నారని తెలియుచున్నది.

### 3.1.2 సాహిత్య అంశాలు :

ఈ కీర్తనలో శ్రీ కరి నారాయణాచార్య భాగవతార్- వారికి రామానుజుల పట్ల వున్న అపారమైన భక్తి, వాత్సల్యం తెలియచెస్తూ పల్లవిలో శ్రితజనవాత్సల్య సాంద్ర అని రాసారు. రామానుజుల వారికి తన భక్తుల పట్ల సంఉద్రమన్తటి వాత్యల్యం వున్నట్లే వాగ్గేయకారుల వారికి కూడా రామానుజుల పట్ల అంతటి వాత్సల్యం వుంది. ఆ శ్రీమన్నారాయణుడి ఆజ్ఞతో ధర్మసంస్థాపనకై ఆదిశేషుడు, రామానుజులుగా 1017వ సంవత్సరం అవతరించారు అనే విషయం మొదటి చరణంలోని మొదటి పాదంలో "శ్రీశునాగ్య గైకొనియ— శేషుని అంశమున భువిని"

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-3 | March 2023 | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/advanced/latest/march23_14.php

అంటూ తెలియచేసారు. ఇక రెండవ పాదంలో రామానుజుల తండ్రి కేశవసోమయాజి అని, వారి గృహమున జనించినావు అని "కేశవార్యసూరి వరుని- గేహమున జనించితివో" అంటూ తెలియచేసారు. రెండవ చరణంలో రామానుజుల వారి జన్మస్తలం శ్రీ పెరుంబుదూర్ ని భూత పురముగా సంబోధించారు. రామానుజుల అవతరణ భూతపురవాసులందరి గృహములలోను శోభను కలిగించిందని, వారంతా ఆనదోత్సాహములతో వున్నరని తెలియచేసారు. మూడవ చరణంలో రామానుజుల తండ్రి కేశవార్యులు అమితానందముతో భాగవతోత్తములను గృహమునకు ఆహ్వానించి, తన పుత్రోత్సాహము తెలియచేయునట్లుగా వారందరిని ఆదరించెనని నారాయణాచార్యుల వారు తెలియచెప్పారు. ఇక నాల్గవ చరణం వాగ్గేయకారుల ముద్రను సూచిస్తూ, రామనుజుల వారు లోకహితము కోరి జన్మించి, కరి నారాయణాచార్యుల వారికి రామానుజచరణాంబుజులు అయ్యే అవకాశం కల్పించారు అంటూ, వాగ్గేయకార ముద్రను రెండవ పాదంలో "శ్రీ కరి నారాయణార్య" అంటూ తెలియచేసారు. రామానుజుల వారి జీవిత విశేషాలని చెప్తూ, శ్రీరంజని రాగలక్షణాలను క్షుణ్ణంగా వినిపించే విధంగా స్వరపరచి, సంగీత సాహిత్య నైపుణ్యం కలిగిన ఆధునిక వాగ్గేయకారులని ఈ కీర్తన ద్వారా నిరూపించారు.

### 3.2. " ఏ పుణ్యము జేసితినో "- వసంత రాగం- రూపక తాళం :

శ్రీ య తి రా జ భ జ న కీ ర్త న ము లు

కవితావతంస, గానకళానిపుణ, హరికథా చతురానన

శ్రీ ఉ. వే. శ్రీమాన్ కరి నారాయణాచార్య భాగవతార్,

వసంత = రూపకము

ప॥ ఏపుణ్యముఁ జేసితినో ! యెంబెరుమానే దాసుఁడ॥ నే
అ॥ ప్రాపించెఁగదా నేటికి భవదంఘ్రి సరోజసేవ ॥ఏ॥
1. అలకాంక్షాసవనలక్ష్మి యతిభక్తిని నీపదములఁ
గొలిచే నేతపముఁజేసెనో కో! గదా! కడుధన్యురాల ॥ఏ॥
2. పురుషోత్తమ కూర్మసింహ గిరిముఖ్య క్షేత్రములను
జరియించితి నాంధ్రదేశ సౌభాగ్యమవర్ణ్యమిలను ॥ఏ॥
3. సతతము నీపదయుగమ్ము సంస్తవించు భాగ్యమిమ్ము!
యతివర ! నారాయణార్య నుతిచరణా! కృపాభరణా! ॥ఏ॥

(ప్రచురితం: 1952, శ్రవణ మాసం, భక్తి నివేదన వేదాంత మాస పత్రిక)

**పల్లవి :**

, సాసనిదా మమ || మా,గ మదమద మగరీ || , సా,మమా మద || సనిదా మామ గమ || దని+
. ఏ పు . . ణ్యము|| జే . . సి . తి . నో . . || . ఎం. బెరు మా . || నే . . దా సు డా . .|| . .+ ||ఏ||

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-3 | March 2023 | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/advanced/latest/march23_14.php

**అనుపల్లవి :**

, సా సనిదా మామద || గ మ దాసని రి స ||, సస సనిదా మమ || సనిదా మగా గమ|| దని +
. ప్రాపిం . . చె గ , || దా . నే . . టి కి || . భవదం. .ఘ్రిస || రో . . జ సే వ . . || . . + ||ఏ||

**చరణం :**

, ససామమా మా || మ మ మా,గదమ గ || , గా,మదనిసానీ || దనిదా మ మదనిద మగ || మ +
. స త త ము నీ || ప ద యు..గ్మ . ము|| , సం.శ్రయిం.చు || భా. . . గ్య మి . . . మ్ము . || . +
, ససానిదా మామద || గ మ దనిసని గరిసా || , ససానిదా ద మ|| మాసనిదా మమ గమ||దని +
. యతివర నా . . || రా . య. ణా . . . ర్య || . నుతచర ణా . || క్రుపా. . భ ర ణా .|| . .+ ||ఏ||

## 3.2.1 సంగీత అంశాలు :

ఈ కీర్తన సాహిత్యం భక్తి రస ప్రధానం గా రచించి, భక్తి రస ప్రధానమైన వసంత రాగాన్ని ఆచార్యుల వారు ఎన్నుకోవటం విశేషం. 17 వ మేళకర్త సూర్యకాంత రాగ జన్యమైన వసంత రాగం సాయంకాల రాగం. రోజు లో సాయంకాల సమయఓ రావటానికి ఎదురు చూసినట్టు గా ఇంత కాలానికి నీ సేవా భాగ్యం కలిగింది అంటూ "ప్రాపించెగదా నేటికి – భవదంఘ్రి సరోజ సేవ" అని రచించారని నా అభిప్రాయం. కనుక సాయంకాల రాగం అయిన వసంత రాగం లో ఈ కీర్తన స్వరపరిచారని ఊహించవచ్చు. వసంతరాగంలో దాటు స్వరప్రయోగాలకి వున్న ప్రాముఖ్యత తెలియచేసే విధంగా అనుపల్లవిలో ఉత్తర భాగంలోనూ మరియు ప్రతి చరణం రెన్డవ పాదంలోనూ "సా సనిదామ మనిదమ" అనే ప్రయోగం వచ్చేలా సాహిత్యం కూర్చారు ఆచార్యులవారు. "భవదంఘ్రి సరోజ", "గదా కడు ధన్యురాలా", సౌభాగ్యమవర్ణ్యమిలను","క్రుపాభరణా" అను పదాల స్వరంలో దాటు స్వర ప్రయోగం తెలుస్తుంది.

## 3.2.2. సాహిత్యాంశాల విశ్లేషణ:

ఎంబెరుమానే అనే విశేషపదం ఈ కీర్తన మొత్తానికి అందాన్ని చేకూర్చిందనే చెప్పాలి. ఆచార్యులవారు, వారికి రామానుజులు భగవన్నరాయణుడితో సమానం అని చెప్పడానికి "ఎంబెరుమానే" అంటే "నా భగవన్తుడా" అని సంబోధించారు. విశిష్టాద్వైత సిద్ధాంతంలో మొట్టమొదట గా తెలుసుకోవలసిన, నేర్చుకోవలసిన "మణవాళ మామునులు వ్యాఖ్యానం చేసిన "ముముక్షిపడి" గ్రంథంలో "ఆచార్యులు సాక్షాత్ శ్రీమన్నరాయణ స్వరూపులుగా సేవించాలని చెప్పారు. "ఎంబెరుమానార్ తిరువడిగళే శరణం" అనే రహస్యమంత్రవ్యాఖ్యానం ఆ గ్రంథంలో

AUCHITHYAM
International Research Journal for Telugu Language & Literary Studies
ISSN: 2583-4797
UGC-CARE listed Journal
Publishing by: Dr. Rambhatla Parvatheeswara Sarma, Dr. RVRM Trust, 12-121/17, Flat No. 402, Satyanagar, Chinamusidiwada, Pendurthy, Visakhapatnam-531173. AP, India. +91 9247859580.

AUCHITHYAM UGC-CARE Listed Journal | Volume-4 | Issue-3 | March 2023 | ISSN: 2583-4797

Article Link: https://www.auchithyam.com/advanced/latest/march23_14.php

చెప్పబడింది. అందుకే ఆచార్యుల వారు " ఏ పుణ్యము చేసితినో - ఎంబెరుమానే దాసుడ" అంటూ రాసారు.ఈ రచన ద్వారా భాగవతార్ ఆధ్యాత్మికగ్రంధాలలో వున్న ప్రావీణ్యత తెలుస్తూవుంది. "భవదంఘ్రి సరోజసేవ" అనగా ప్రకాశించే సరోజములవంటి మీ పాదసేవ అని అర్ధం. ఈ పదంలో భవత్ అనే సంస్కృతపదం వారి సస్కృతభాషాపటిమను తెలియచేస్తోంది. ప్రకాశించే సరోజములవంటి నీ పదముల సేవ నేటికి ప్రప్తించినది కదా అంటూ రామానుజుల సేవకై వారి ఆత్రుతను తెలియచేసారు. ఇక 2వ చరణంలో, ఆంధ్రదేశంలో ముఖ్యపుణ్యక్షేత్రాలైన శ్రీకూర్మం, సింహాచలం మొదలగునవి దర్శించుకొని, శ్రేష్టమైన ఆదర్శనభాగ్యం ఇలనంతా ప్రసరింపచేసినావు అని రచించారు, యతిరాజులు పుణ్యతీర్ధ సంచారులు కనుక వారి దర్శన భాగ్యం ఇలలో అందరికీ ప్రసరించే పుణ్యఫలం అని అర్ధం. చివరి చరణంలో వాగ్గేయకార ముద్రను సూచిస్తూ "నారాయణార్యనుతచరణా కృపాభరణా" అంటూ రాసారు. ఎల్లప్పుడూ నీ పదయుగ్మసేవ చేసే భాగ్యం కలిగించమంటూ వేడుకుంటూ చివరి చరణం లో వారి వాగ్గేయకార ముద్ర ను తెలియచేసారు.

## 4. ముగింపు:

ఇవే కాకుండా ఉదయ రవిచంద్రిక రాగంలో " లాలి లక్ష్మణ బాల" అనే రామానుజ లాలి కీర్తన, ధన్యాసి రాగంలో "జయ జయ కాంతిమతీ కుమారా – జగదోద్ధారా మంగళం" అంటూ రామానుజ మంగళహారతి కీర్తన ఇలా సందర్భానుసారముగా కరి నారాయణాచార్యుల వారు వివిధ కీర్తనలు విస్తారంగా రాగాలాపన , స్వరకల్పన పాడుతూ సంగీత విద్వాంసులు వారి మనోధర్మ ప్రావీణ్యం చూపిస్తూ పాడే అవకాశం వున్న రాగాల్లో రచించారు. వీరి రచనలన్నీ తరువాతి తరం సంగీతజ్ఞులకి, పండితులకు, సంగీత విద్వాంసులకు స్ఫూర్తిదాయకం.

## 5. ఉపయుక్తగ్రంధసూచి:


1. చినసత్యనారాయణ, నూకల., సికింద్రాబాదు. 2001, రాగలక్షణ సంగ్రహం, చినసత్యనారాయణ, నూకల,శ్రీ దత్తసాయి గ్రాఫిక్స్, హైదరాబాద్.
2. శ్రీ విశిష్టాద్వైత ప్రచార సంఘం, విజయవాడ, 1953. శ్రీ యతిరాజ భజన కీర్తనలు, శ్రీ కరి నారాయణాచార్య భాగవతార్, విజయవాడ.
3. టి.కె.గోపాలాచార్యులు,1949-53, భక్తినివేదన వేదాంతమాసపత్రిక, శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజజీయర్ స్వామిజి లిబెర్టీ ప్రెస్స్, తెనాలి.
4. శ్రీమదుపనిశత్ సిద్ధాంత ఆచార్య పీఠం, ద్వితీయముద్రణ 2017, యుగపురుషులు శ్రీ రామానుజులవారి దివ్యచరిత్ర, శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీరంగ రామానుజ జీయర్ స్వామీజీ, వి.జి.యస్ బుక్ లిన్క్స్, విజయవాడ.
5. శ్రీ కరి నారాయణాచార్య భాగవతార్ కుటుంబసభ్యుల ముఖాముఖి మరియు ఫోన్ ద్వారా నిర్వహించిన సమావేశములు 2020 -2023.
6. ఆంధ్రభారతీ – అంతర్జాల తెలుగు నిఘంటువు https://andhrabharati.com/dictionary/.


గమనిక: ఈ పత్రికలోని వ్యాసాలలో అభిప్రాయాలు రచయితల వ్యక్తిగతమైనవి. వాటికి సంపాదకులు గానీ, పబ్లిషర్స్ గానీ ఎలాంటి బాధ్యత వహించరు.